పేరుకే అభ్యర్థులు, ప్రచారాలు లేవు, పర్యటనలు లేవు



విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా రాజాం (ఎస్సీ) నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పదిమంది అభ్యర్థులు నామినేషన్లు వేసి ఖరారు అయ్యారు. కాని ప్రధాన పార్టీలైన వైసీపీ, కూటమి పార్టీలైన బిజెపి, తెలుగుదేశం, జనసేన ఈ రెండు పార్టీల ప్రచార రధాలు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాత్రమే పోటాపోటీగా ప్రచారాలు సాగిస్తున్నారు. మరి కొన్ని పార్టీలు అయితే ప్రచార రధాలు మాత్రమే తిరుగుతున్నాయి. అభ్యర్థులు ప్రచారంలో కనబడటం లేదు. మరికొన్ని పార్టీలు అయితే ప్రచార రథాలూ లేవు ప్రచారాలూ లేవు. ప్రచారాల చేయని అభ్యర్థులు మరి నామినేషన్లు దేనికోసం వేశారని పలువురు ప్రశిస్తున్నారు. ఇలా ప్రచారాలు, పర్యటనలు చేయని అభ్యర్థులపై ఆయా పార్టీల అధ్యక్షులు దృష్టి సారించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ త్వరగా పూర్తిచేయాలి

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరంః పోస్టల్ ఓటింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఆమె బుధవారం సందర్శించారు. ఓటింగ్ ప్రక్రియను, ఏర్పాట్లను పరిశీలించారు. వీలైనంత వేగంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ కె.సందీప్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, మెప్మా పిడి సుధాకరరావు, మున్సిపల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

రిసెప్షన్ సెంటర్ వద్ద పటిష్ట ఏర్పాట్లు

ఎన్నికల రోజు ఏర్పాటు చేసే రిసెప్షన్ సెంటర్ వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని వేదిక ఇన్చార్జులను కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగురూముల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. నిర్దేశిత నమూనాలో, కట్టుదిట్టంగా స్ట్రాంగ్‌రూములను ఏర్పాటు చేయాలన్నారు. పటిష్టంగా బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటర్ల వద్ద, ప్రాంగణంలో లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్, భోజన సౌకర్యంపై చర్చించారు. ఈ పర్యటనలో వేదిక ఇన్‌ఛార్జులు ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, డిప్యూటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలు అందకుండా చేస్తున్న టీడీపీ

వైసీపీ అభ్యర్థి పీడికి రాజన్న దొర

విశాలాంధ్ర-మెంటాడ: మండలంలో బుధ వారం వైయస్సార్ పార్టీ ఎన్నికల ప్రచారం భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందు తున్న విషయాలను చీర్నించుకోలేక తప్పుడు ప్రచారం చేయడమే కాక పథకాలు అందకుండా చేస్తుందని సాలూరు నియోజ కవర్గ వైసీపీ అభ్యర్థి పీడికి రాజన్న దొర అన్నారు మండలంలో పిట్టాడ,మెంటాడ చింతలవలస కైలాం, చల్లపేట, కొంపెంగి, మీసాలపేట, ఇద్దన వలస, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం మండల పార్టీ అధ్యక్షులు రాయపల్లి రామారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది జగన్మోహన్ రెడ్డి మరల సీఎం కావాలంటే వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని సంక్షేమ పథకాలు మరింత చేరువు కాగలరని అమ్మఒడి,రైతు భరోసా, విద్యా ఆసరా, చేయూత తో పాటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వస్తుందని అయితే ఇటీవల ఎన్నికల సంఘానికి తెలుగుదేశం నాయకులు బురద చల్లడమే కాకుండా అందనీయకుండా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని, దీని కారణంగా జమ కావలసిన సొమ్ములు జమ కాకుండా మిగిలిపోయాయని అన్నారు ఎన్నికల అనంతరం జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరిని ఆదుకుంటుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, మండల అధ్యక్షులు రెడ్డి సన్యాసినాయుడు, మెంటాడ సర్పంచ్ రేగిడి రాంబాబు, ఎంపీటీసీ పతివాడ కుమారి, వైస్ ఎంపీపీలు సారికి ఈశ్వరరావు, పొట్టింగి దుర్గ, చొక్కాకు సన్యాసి నాయుడు మాజీ సర్పంచ్ దంతులూరి రంగరాజు,దాట్ల హనుమంతరాజు, పాశల ప్రసాద్, శిరిశెట్టి నారాయణరావు,మండల తిరుపతిరావు,పలు గ్రామాలకు చెందిన సర్పంచులు వైసీపీ కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని చూసి ఆశీర్వదించండి

గడపగడపకు ప్రచారంలో శిరువూరు

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రంలో "పేదల సంక్షేమమే" 'జగనన్న ధ్యేయమని' అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంగళవారం నాడు కొండలావేరు ఇంటింట ప్రచారంలో ప్రజలకు మూడో వరుసలో ఉన్న ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో బొత్స సత్యనారాయణను పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని గడప గడపకు ప్రచారంలో విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కొండ లావేరు అభివృద్ధి చెందింది అంటే బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలోనే కంచమ్మ కొండకి కరెంటు, త్రాగునీరు, తారు రోడ్డు వేయగలిగామని కొండలావేరు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరివూరి కృష్ణమూర్తి రాజు, డాక్టర్ రవి రాజు నాయకులు కిరణ్‌రాజు, వార్డు నెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది అంతా ఉదయం ఐదు గంటలకే చేరుకోవాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి శాంతి

విశాలాంధ్ర-చీపురుపల్లి: మే 13న జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధుల్లో నియమితులైన సిబ్బంది ముందు రోజు ఉద యం 5 గంటలకే స్టేషనరీ సరఫరా కేంద్రం వద్ద హాజరు కావాలని ఎన్నికల అధికారి బిశాంతి అన్నారు. ప్రభుత్వ ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని ఆమె అన్నారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహించరాదన్నారు. సిబ్బంది అంతా బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో 17 రూట్లు వారీగా 33 స్టేషన్లో ఏర్పాటుచేశా మన్నారు. సిబ్బందికి అత్యవసర సాధారణ మెటీరియల్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సిబ్బందికి అందజేసిన అత్యవసర సాధారణ మెటీరియల్లు సకాలంలో నిర్దేశించిన కేంద్రాలకు చేర్చాలన్నారు. కార్యక్రమంలో అత్యవసర సాధారణ మెటీరియల్ సరఫరా సిబ్బంది, గరివిడి మెరకముడుదాం గుర్ల చీపురుపల్లి మండల తహసీల్దార్లు. ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ సురేష్ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ పిన్నింటి రామారావు పాల్గొన్నారు.

కోలగట్ల కి మద్దతుగా ఆయన కుమార్తె అల్లుడు ప్రచారం

విశాలాంధ్ర విజయనగరం రూరల్ : మండలంలోని ముడిదాంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో కోలగట్ల వీరభద్ర స్వామి కి మద్దతుగా ఆయన కుమార్తె అల్లుడు డాక్టర్ సంధ్య డాక్టర్ నాగాభిషేక్ పాల్గొన్నారు. ఆ ప్రాంతానికి చేరుకున్న ఆమెకు మద్దతుగా వందలాది మంది మహిళలు ఆమె వెంట నడిచారు. ఇంటింటికి వెళ్లి కోలగట్లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపలో మహిళలు మంగళ హారతులిచ్చి విజయ తిలకాలను దిద్దారు. ఈ సందర్భంగా డా.సంధ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా కోలగట్ల వీరభద్ర స్వామికి మద్దతుగా ప్రజాస్పందన అనూహ్యంగా లభిస్తోందన్నారు. దీనికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలన, స్థానికంగా కోలగట్ల వీరభద్ర స్వామి చేసిన అభివృద్ధేనని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీరుస్తూ ప్రజా నాయకుడిగా కోలగట్ల వెలుగొందుతున్నారన్నారు. మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరల శాసనసభ్యునిగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించినట్లయితే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సన్యాసి నాయుడు (పండు) చిట్టి గణేష్ నాయుడు, అలమండ అప్పలరాజు, సత్యనారాయణ, మజ్జి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ను గెలిపించండి

టిడిపి మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు

విశాలాంధ్ర-బొబ్బిలి: ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి గా బేబీనాయన ను గెలిపించాలని టిడిపి మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాడంగి మండలంలో గల ముగడ, గజరాయనివలస, గొల్లాది, కామన్నవలస, డొంకినవలస, వీర సాగరం (6) గ్రామాలు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంటు మరియు శాసన సభ్యత్వానికి రెండు ఓట్లను ?? సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడపకు వెళ్లి ఓటర్లు ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయనతో పాటుగా మాజీ శాసనసభ్యులు తెంటు.లక్షుంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

19 డివిజన్లో కూటమి అభ్యర్థి అదితి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం నియోజక వర్గ తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయ లక్ష్మి గజపతి రాజు బుధవారం 19వ డివిజన్లో బంగారమ్మ కోలనీ, సోము వీధి, బంగారి వీధి, రామమందిరం ఏరియా, రౌతు వీధి, గోక వీధి, హుకుంపేట ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదితి గజపతి రాజు మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ ఉమ్మడి మ్యానిఫెస్టోలో పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. విజయనగరంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తెలియజేశారు. మ్యానిఫెస్టోలో ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదవాళ్లకు పట్టణ పరిధిలో 2 సెంట్ల భూమిని గృహ నిర్మాణం కోసం ఇస్తామని, గ్రామీణ పరిధిలో 3 సెంట్ల భూమిని గృహ నిర్మాణం కోసం ఇస్తామన్నారు. సంక్షే మం అనేది దేశంలోనే మొట్టమొదటిగా ప్రారంభించినది అన్న ఎన్టీఆర్ అన్నారు. పక్కా గృహాలు, రూ. 2లకే కిలో బియ్యం, పేదలకు కూడు, నీడ, గుడ్డ కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వమే అని వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే వృద్ధులకు రూ. 4 వేల పింఛన్, వికలాంగులకు రూ. 6 వేల పింఛన్ ఇస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు వంటివని, దేశంలోనే మొదటి సారి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టింది అన్న ఎన్టీఆర్ వల్లే సాధ్యమైంది అన్నారు, తరువాత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకువెళ్లారన్నారు. మహిళల కోసం దీపం పథకం తీసుకువచ్చి గ్యాస్ కనెక్షన్లు ఇప్పించారని మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని, అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారన్నారు. అదేవిధంగా దేశ భవిష్యత్తు అయిన యువత భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేసి ఉద్యోగ, ఉపాధి అవకా శాలు కల్పించగల ఏకైక నాయకుడు చంద్రబాబు ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సిపై మొదటి సంతకం పెడతారని హామీ ఇచ్చారని తెలిపారు. మన విజయనగరం ప్రశాంతతకు, విద్యలకు మారు పేరుగా ఉండేది, అటువంటి నగరాన్ని నేడు గంజాయికి అడ్డాగా మార్చేసిన ఘనత ఈ వైకాపా నాయకులకే దక్కుతుందన్నారు. ఇటువంటి డ్రగ్స్ వలన నేరాలు కూడా పెరుగుతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని తెలిపారు. డ్రగ్స్ కి బానిసలై యువత వారి జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన చెందారు. దిశా చట్టమే లేదని, కేవలం పోలీస్ స్టేషన్లు పెట్టి మహిళలను మోసంచేసారని, మహిళలకు రక్షణ ఉండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం సమానంగా జరుగుతాయని అందుకు మీరు మే 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా మరియు కలిశెట్టి అప్పలనాయుడు ని ఎంపి గా, గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

విశాలాంధ్ర-కొత్తవలస : మండలంలోని చినరావుపల్లి కంటకాపల్లి, కొత్తూరు, సాంబయ్యపాలెం, చిన్ని పాలెం, మన్ని పాలెం, రెల్లి, ముమ్మన వాణి పాలెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి విస్తృతం గా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి గ్రామంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ గేదెల తిరుపతి మాట్లాడుతూ మండలంలో పార్టీ పట్ల విశేషమైన అభిమానం ఉందని పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను ప్రజలకు వివరించి వాటిని ఓటు బ్యాంకు రూపంలో మారిస్తే మంచి మెజార్టీతో గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు దేగల అప్పలరాజు కొత్తవలస మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సన్యాసి పాత్రుడు తదితరులు పాల్గొన్నారు

ఒక్క ఛాన్స్ నెల్లిమర్లకు అభివృద్ధి చేసి చూపిస్తా

ఎన్డీఏ అభ్యర్థి లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-డెంకాడ: జన విజయ యాత్రలో భాగంగా బుధవారం ఎన్డీఏ అభ్యర్థి అయిన లోకం నాగ మాధవి నెల్లిమర్ల మండలంలో టెక్కలి చంద్రంపేట చినబోరాడు పేట పెద్ద బూరాడ పేట పారసం కొండవెలగాడ మరియు డెంకాడ మండలంలో వెదుళ్ళవలస గొడ్డుపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉండే ప్రజలకు ఆచరణ యోగ్యమైన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. నాకు ఒక్క అవకాశం ఇస్తే తారక రామ తీర్థ సాగర్ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అతి తక్కువ కాలంలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తానని తద్వారా తాగునీటి సమస్య మరియు సాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. అలాగే వ్యవసాయ ఉత్పత్తులను వ్యవసాయ పరిశ్రమలకు అనుసంధానించడం ద్వారా రైతులు అదనపు లాభాలను పొంద వచ్చని తెలిపారు. నెల్లిమర్ల నియోజకవర్గం పలు అవినీతి కార్యకలాపాలలో మునిగిపోయిందని, నాకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. అంతేకాక విద్యార్థులకు నాణ్యమైన విద్యను రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాట ఇచ్చారు. అలాగే ప్రతి గ్రామం లో మురుగునీరు పారుదల వ్యవస్థను ఆధునికరిస్తానని, ప్రతి గ్రామంలో విద్యుత్ దీపాలను ఏర్పాటుచేసి చీకటిని పారద్రోలుతానని తెలియజేశారు. అందువలన ప్రజలందరూ 10వ నంబరు బ్యాలెట్ పై గాజు గ్లాసు గుర్తుపై తమ అమూ ల్యమైన ఓటుముద్రను వేసి నన్ను గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కర్రోత్తు బంగారు రాజు నెల్లిమర్ల మండలం తెదేపా నాయకులు సువ్వాడ రావిశేఖర్ కడగల ఆనంద్ మరియు తదితర కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికలకు 48 గంటల ముందు మద్యం దుకాణాలు బంద్

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఈ నెల 13న ఆంధ్రప్రదేశ్ లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నా దృష్ట్యా పోలింగ్ కు 48 గంటల ముందు నుండి అనగా 11వ తేదీ సాయంత్రం 7 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మద్యం విక్రయాలపై నిషేధం విధించినందున మద్యం దుకాణా లను మూసి ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఒక ప్రకటన లో తెలిపారు. అదే విధంగా జూన్ నెల 4 వ తేదీన కౌంటింగ్ సందర్భంగా కూడా దుకాణాలను మూసిఉంచాలని ఆదేశించారు.

ప్రచారంలో దూసుకుపోతున్న చింతల

విశాలాంధ్ర-రామభద్రపురం: మండల కేంద్రంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహ కార్యదర్శి చింతల రామకృష్ణ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బుధవారం రెల్లి వీధి, మెయిన్ రోడ్డు, శివాలయం వీధి, మారుతి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, లో బుధవారం నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి వెళ్లి ప్రజా గళం కార్యక్రమంలో భాగంగా బాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను 13న జరగనున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, ఎంపీటీసీ వసంతుల తిరుపతిరావు, చింతల చిన్నమ్మ తల్లి మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు రెవిన్యూలో సర్వే నంబర్ 316 ప్రభుత్వ పోరంబోకు భూమిలో అక్రమ నిర్మాణం అనే శీర్షికన విశాలాంధ్ర దినపత్రికలో సోమవారం వెలువడిన వార్తకు రెవిన్యూ అధికారులు స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేశారు.ఈ మేరకు వావిలపాడు రెవెన్యూలో సర్వే నంబర్ 316 ప్రభుత్వ భూమిలో వావిలపాడు శివారు సంజీవమెట్ట గ్రామానికి చేరుకొని గ్రామ విఆర్ఓ బాల భాస్కరరావు నిర్మాణం చేపట్టిన వ్యక్తితో మాట్లాడి ఇది ప్రభుత్వ భూమి ఈ భూమిలో ఎవరైనా అక్రమ నిర్మాణం చేపడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిర్మాణం నిలిపివేసి ఇప్పటివరకు నిర్మించిన గోడలను తొలగించాలని ఆదేశించారు.

వచ్చేనెల 29న జాతీయ లోక్‌అదాలత్

విశాలాంధ్ర-రాజాం: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్ర ప్రదేశ్, అమరావతి జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు రాజాం కోర్ట్ ఆవరణలో తేది జూన్ 29వ తేదీన ఉదయం గ.10.30 ని. నుండి "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించనున్నట్లు మండల్ న్యాయ సేవా సంఘ అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి- సి.హెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ఫ్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించబడునని, ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని కోరారు. రాజీయే రాజమార్గమని, రాజీకి వీలైన ఎక్కువ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని అధ్యక్షులవారు తెలియజేశారు. అలాగే లోక్ అదాలత్ లో సివిల్ కేసులు పరిష్కారామైతే కోర్టఫీస్ కూడా వాపసు ఇవ్వబడునని తెలియజేశారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే రాష్ట్రం అభివృద్ధి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడితేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని, కనుక కూటమి తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కోళ్ల లలితకుమారిని, విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న ఎం.శ్రీభరత్ ను మంచి మెజార్టీ తో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి పిలుపు నిచ్చారు. శృంగవరపుకోట మండలంలోని గవరపాలెం, రామన్నపాలెం గ్రామాల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ తరపున ఇందుకూరి సుధారాణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధారాణికి మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. సన్మానం చేయటంతో పాటు మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కోళ్ల లలితకుమారి, విశాఖ ఎంపీగా శ్రీభరత్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఇక ఇప్పటివరకు ఎమ్మెల్యేగా ఉన్న కడుబండి మన గ్రామాలభివృద్ధికి ఎటువంటిచర్యలు తీసుకోలేదని ధ్వజమెత్తారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి వెంట ప్రచారంలో ఎస్.కోట మేజర్ పంచాయతి సర్పంచ్ జి.సంతోషి కుమారి, ఎంపీటీసీ సింహాచలం, ముఖ్య మహిళా నేత బీసెట్టి అరుణ, టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ను గెలిపిస్తే అద్భుత పథకాలు

విశాలాంధ్ర-గజపతినగరం: సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు అద్భుతమైన పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆ పార్టీ జగపతినగరం నియోజకవర్గ అభ్యర్థి డోల శ్రీనివాస్ అన్నారు. గజపతినగరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పేద మహిళలకు ఏడాదికి లక్ష రూపాయలు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య తదితర పథకాలు అమలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.

టిడిపిలో పలువురు మాజీ వాలంటీర్లు చేరిక

విశాలాంధ్ర-రామభద్రపురం: మండల మండల కేంద్రంలో చింతల వీధికి చెందిన పలువురు మాజీ వాలంటీర్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం 5గురు వార్డు వాలంటీర్లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో పెద్దపల్లి తులసీరామ్, చింతల మౌనిక, చింతల కళ్యాణి, మర దాన సత్యనారాయణ, లు ఉన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వాలంటీర్లకు వైకాపా ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందని మరోసారి ఆ ఇబ్బందులు పడకుండా ఉండడానికే తెలుగుదేశం పార్టీ కి ఆకర్షితులై పార్టీలో చేరారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వీరందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అలాగే నియోజకవర్గంలో వైకాపా పూర్తిగా ఖాళీ అయిపోయిందని అన్నారు.13న జరగనున్న ఎన్నికలలో బొబ్బిలి నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి బేబీ నాయన అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలే గెలిపిస్తాయని అన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో తెలుగుదేశం పార్టీకి మంచి మెజార్టీ వస్తుందన్నారు. ముఖ్యంగా రామభద్రపురం మండలం గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని అన్నారు. రామభద్రపురం మండలం నుంచి 6 నుంచి ఎనిమిది వేల వరకు మెజార్టీ వస్తుందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలందరూ కూడా తెలుగుదేశం వైపే బలంగా నిలబడ్డారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి బొబ్బిలి శ్రీనును గెలిపించండి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు
- ఇండియా కూటమి అభ్యర్థి కి మద్దతుగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఇండియా కూటమి అభ్యర్థి బొబ్బిలి శ్రీను గెలిపించాలని కోరు తూ బుధవారం సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పి కామేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు ముందుగా స్థానిక మయూర జంక్షన్ వద్ద నుండి ఎల్ఐసి ఆఫీస్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని నినాదాలు చేశారు. అనంతరం ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో. సిపిఐ జిల్లా కార్యదర్శి %జశీఎఎఱ% రమణ అధ్యక్షతన విజయనగరం పార్లమెంట్ ముఠా వర్కర్స్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు మాట్లాడుతూ దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఇప్పటికే దేశంలో నరేంద్ర మోడీ , రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజలకు తీవ్రమైన అన్యాయాలు చేశారన్నారు. 10 ఏళ్ల పరిపాలనలో దేశం, రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కార్మికుల సమస్యలపై ప్రస్తుత ప్రభుత్వాలు ఏ విధంగా స్పందించాయో చెప్పాలన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా ఏర్పాటు చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలించిన 50 సంవత్సరాల లో కార్మికులపై ఎన్నడూ ఈ విధంగా ప్రవర్తించలేదన్నారు.

కావున విజయనగరం పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొబ్బిలి శీను తో పాటు అసెంబ్లీ అభ్యర్థులను కూడా గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొబ్బిలి శ్రీను మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా విపరీతమైన ధరలు పెరిగాయని తెలిపారు. ఇదే కొనసాగితే రానున్న కాలంలో ప్రతి ఒక్కరూ పేదవాడి గానే ఉండిపోతారన్నారు. దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా రావాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ ముందుంటుందన్నారు. ఇక రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే దసల వారి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని కొనసాగిస్తానని నమ్మించి ప్రస్తుతం ప్రజలకు హాని కలిగించే చీప్ లిక్కర్ ను అమ్ముతున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన మొట్టమొదటి సంతకం ప్రత్యేక హెూదా పైనే అన్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు లక్ష రూపాయలు సంవత్సరానికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ ఇవ్వడంతో పాటు ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు కావున ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి అయిన తనను ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శిలు బుగత అశోక్, అలమండ ఆనందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ రంగరాజు, బాయి రమణమ్మ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముల్లు నరసింహులు, సివిల్ సప్లై కార్మికులు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
గురువారం 09, మే 2024

కూటమి అభ్యర్థిని గెలిపించండి

బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ పిన్నింటి వాసు

విశాలాంధ్ర-డెంకాడ: కూటమిలో భాగంగా తెలుగుదేశం బిజెపి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవిని భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి జిల్లా సెక్రటరీ పిన్నింటి వాసు వాటర్ ను అభ్యర్థించారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన మహిళలకు 33% రిజర్వేషన్ ప్రకారం మహిళలను చట్టసభలకు పంపించే బాధ్యత మనందరిపై ఉంది. ఉమ్మడి అభ్యర్థి అయిన లోకం నాగ మాధవి ని మనందరం ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మహిళలందరూ నడుం బిగించి లోకం నాగ మాధవి ని అఖండ మెజార్టీతో గెలిపిస్తారని మనవి. ఓటమి భయంతో వైసీపీ నాయకులు లోకం నాగ మాధవి పై అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటు ఎవరు ఎన్ని కుట్రలు చేసినా లోకం మాధవి విజయాన్ని ఎవరు ఆపలేరు. ఆయన అన్నారు.

చంద్రబాబు ఎలిప్యాడ్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఎస్పీ చక్రవర్తి

విశాలాంధ్ర-చీపురుపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీపురుపల్లి ఎన్నికల పర్యటన సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేయుచున్న హెలిప్యాడ్ నిర్మాణ స్థలాన్ని చంద్రబాబు నాయుడు నిర్వహించే సభాస్థలి ప్రాంగణాన్ని చీపురుపల్లి డిఎస్పి చక్రవర్తి పరిశీలించారు చీపురుపల్లిలో ఈనెల 9న నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేయుచున్న నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖరావు ఎస్ఐ కే కిరణ్‌కుమార్ నాయుడు ఇంటిలిజెన్స్ సీఐ నరసింహ మూర్తిలు పరిశీలించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా వివేదమైనటువంటి అవాంఛనీయ సౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సమావేశానికి ఎంత స్థాయిలో కార్యకర్తలు పాల్గొంటున్నది వారికి అవసరమైన సౌకర్యాలు రవాణా ఇతని ఇబ్బందులు కలక్కుంటా తగిన ఏర్పాట్లపై ఆయన సిబ్బందితో చర్చించారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు కరణం మురళీ మోహన్రావు తెలుగుదేశం పార్టీ స్టార్ క్యాంపైనర్ కిమిడి నాగార్జున చీపురు పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు కుచ్చర్లపాటి త్రిమూర్తుల రాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కోలగట్లకి మద్దతుగా నేడు భారీ ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: వైసిపి నియోజకవర్గ అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామి కి మద్దతుగా నేడు సాయంత్రం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు నగర పార్టీ అధ్యక్షుడు ఆనపు వేణు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలు తెలిపారు. నేడు సాయంత్రం 4 గంటలకు సీఎంఆర్ జంక్షన్ నుండి నిర్వహించనున్న భారీ ర్యాలీలో వైసిపి నాయకులు, యువజన, విద్యార్థి విభాగాలు, కోలగట్ల అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున పాల్గొనున్నట్లు చెప్పారు. ర్యాలీ సిఎంఆర్ జంక్షన్ నుండి ప్రారంభమై చర్చి, కన్యకా పరమేశ్వరి ఆలయం, గంటస్తంభం, మూడులంతర్లు మీదుగా వెళ్లి కోట వద్ద ముగిస్తుందన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కోలగట్ల వీరభద్ర స్వామి, తదితరులు ప్రసంగించెదరని తెలిపారు. కావున వైసీపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ భారీర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు. సీనియర్ కార్పొరేటర్ కేదారిశెట్టి సీతారామమూర్తి మాట్లాడుతూ నగర ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నగర అభివృద్ధికి కృషిచేసిన కోలగట్ల వీరభద్ర స్వామికి మద్దతుగా నిర్వహించిన భారీ ర్యాలీ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు, జోనల్ ఇన్చార్జులు మారం బాల బ్రహ్మారెడ్డి, బొద్దాన అప్పారావు పాల్గొన్నారు.

బహుజనుల అభివృద్ధి బీఎస్పీతో సాధ్యం

విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి ప్రకాష్‌రావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బహుజనుల అభివృద్ధి,సమ సమాజం స్థాపన జరగాలంటే బహుజన సమాజ్వాది పార్టీ (బీఎస్పీ) అవసరం ఈ దేశానికి ఎంతో ఉందని బిఎస్పి విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి బి.ప్రకాష్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోము రాంబాబు అన్నారు. ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ విధానాలకు అనుగుణంగా 1984లో కాన్షిరం నేతృత్వంలో బహుజన సమాజ్వాది పార్టీ ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి బహుజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ జరిగినప్పటి నుంచి నేటి వరకు 85 శాతం మంది బహుజన కులాలు కాకుండా రాష్ట్రంలో తక్కువ సంఖ్యాకులైన కమ్మ, రెడ్డి ఈ రెండు కులాలే పాలిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందాలంటే బహుజన సమాజ్వాది పార్టీతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కులాలపై దాడులు జరుగుతున్నాయని,వైకాపా పాలకులు ఎస్సీ,ఎస్టీలు, నిరుపేదలపై దాడులు చేయడం,హత్యలు చేసి డోర్ డెలివరీ చేస్తున్నారని ఆరోపించారు. బహుజన సమాజ్వాది పార్టీతోనే భారత రాజ్యాంగానికి రక్షణ చేకూరుతుందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి హత్య కేసుల్లో నిందితులకు సీట్లు ఇచ్చి తన పక్కనే తిప్పుకుంటూ వారిని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. అధికారి వైకాపాతో పాటు కూటమి పార్టీలు మన్యం జిల్లాల్లో డూప్లికేట్ సర్టిఫికెట్లతో ఎస్టీల స్థానాల్లో పోటీ చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికలలో బహుజన సమాజ్వాది పార్టీ బహుజనుల సంక్షేమం కోసం ఒంటరి పోరాటం చేస్తుందన్నారు. రాజ్యాధికారం కారణంగానే రాష్ట్రంలో కమ్మ,రెడ్లు కార్పొరేట్ శక్తులుగా ఎదిగి రాష్ట్రాన్ని శాసిస్తున్నారని పేర్కొన్నారు. అల్పసంఖ్యాకుల చేతుల్లో రాజ్యాధికారం ఉండటంతో బహుజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఉండేవని, అది కాస్త జగన్ ప్రభుత్వం కార్పొరేషన్ల పేరుతో ఆ నిధులను దుర్వినియోగం చేసి ఎస్సీ,ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్వాది పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థులు, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం

విశాలాంధ్ర-బాడంగి : రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం మని బొబ్బిలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బేబీనాయన అన్నారు. మండలంలో ముగడ, గొల్లాది, పిన్నవలస , వీరసాగరం, బాడంగి తదితర గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కి ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా రావాలన్నారు.జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటి పడిందని విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మానాయుడు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి బేబీనాయన అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న బేబి నాయన గెలిపించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జనరల్ సెక్రటరీ కొల్లి అప్పలు నాయుడు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు తెంపు రవి బాబు, పాలవలస గౌరి,ఎల్.సత్యం,ఎస్. భాస్కర్ రావు తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

కాలం రాజుపేట లో ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని కాలం రాజుపేట లో వైసిపి నాయకులు గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు వైసిపి మేనిఫెస్టో ఎమ్మెల్యే అప్పల నరసయ్య బ్యాలెట్ సంఖ్య పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు వైసీపీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

నిరుపేద క్షత్రియులకి వారి డిమాండ్లకి విలువ నిచ్చిన కూటమికి కృతజ్ఞతలు

క్షత్రియ పరిషత్ కోశాధికారి గొట్టుముక్కల రామరాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నిరుపేద క్షత్రియులని ఆదుకోవటానికి క్షత్రియ కార్పొరేషన్ అవశ్యకతని గుర్తించి మేనిఫెస్టోలో పెట్టిన కూటమికి క్షత్రియుల తరుపున ధన్యవాదములు తెలుపుతున్నామని క్షత్రియ పరిషత్ కోశాధికారి గొట్టుముక్కల రామ రాజు తెలిపారు. బుధవారం స్థానిక క్షత్రియ కళ్యాణమండపం లో జరిగిన పత్రికా సమావేశం లో ఆయన మాట్లాడుతూ 2017 వ సంవత్సరం లో నిరుపేద క్షత్రియుల కి అవసరమైన కార్పొరేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తం గా క్షత్రియ కార్పొరేషన్ సాధన సమితి, క్షత్రియ పరిషత్ లు చేసిన పోరాటం ఫలితం గా 2019 వ సంవత్సరం లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం క్షత్రియ కార్పొరేషన్ ని ఏర్పాటు చేసి 50 కోట్ల రూపాయల నిధులని కూడా కేటాయించటం జరిగింది అని గుర్తు చేసారు. కానీ తరువాత కొద్ది రోజులకే ఎన్నికల నిబంధనలు అమలులోకి రావటం వలన ఎవరికి లబ్ది చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేసారు. అప్పటి ప్రతిపక్ష నేత అయిన జగన్మోహన్ రెడ్డి కి కూడా కార్పొరేషన్ వినతి పత్రం ఇవ్వటం వలన ఆయన ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత కార్పొరేషన్ ని ఏర్పాటు చేసినందున క్షత్రియ పరిషత్ జగన్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ చైర్మన్ గా నియమితులైన పాతపాటి సర్రాజు కార్యనిర్వాహక సభ్యులని కూడా సన్మానించటం జరిగిందన్నారు కానీ కార్పొరేషన్ కి ఈ అయిదు సంవత్సరాల కాలంలో ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయిం చలేదని దీనివలన క్షత్రియుల ఆశలు అడియాసలు అయ్యాయి అన్నారు.ఇప్పుడు మళ్లీ ప్రతిపక్ష నేత అయిన చంద్రబాబు నాయుడికి మూడు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించామని ప్రధానంగా క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు దానికి నిధుల కేటాయింపు రెండవ డిమాండ్ గా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి విప్లవవీరుడు అల్లూరి సీతా రామ రాజు పేరు పెట్టాలని మూడవ డిమాండ్ గా రాష్ట్ర రాజధానిలో అల్లూరి స్మృతివనం కి ఐదు ఎకరాలు కేటాయించాలని వినతిపత్రం సమర్పించిన వెంటనే చంద్రబాబు తన కూటమి మేనిఫెస్టో లో మూడు డిమాండ్లని పెట్టటం జరిగింది అని ఆనందాన్ని వ్యక్తం చేసారు రాజకీయ పార్టీలకి అతీతంగా ఉన్న క్షత్రియ పరిషత్ లు నిరుపేద క్షత్రియులకి వారి డిమాండ్లకి విలువ నిచ్చిన కూటమికి కృతజ్ఞత లు తెలిపారు క్షత్రియ యూత్ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు శేఖర్ మరియు లక్ష్మీపతి వర్మ లు కూటమి మేనిఫెస్టో క్షత్రియుల డిమాండ్లు నెరవేర్చే విధంగా ప్రకటించిన కూటమికి ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశం లో పరిషత్ కార్యదర్శి పెన్మత్స సీతా రామ రాజు, యూత్ సభ్యులు వెంకట రాజు, కె ఆర్ కె రాజు ,నాగరాజు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెలా పింఛన్ ఇంటికి తెచ్చి ఇస్తున్న వైసీపీకే మా ఓటు

స్వామి అన్నయ్యకే మా మద్దతు : పలువురు భరోసా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిపథంలో నడిపించిన స్వామి అన్నయ్యకే మా ఓటు అంటూ నగరవాసులు.... ఇలా అన్ని వర్గాల ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఈనెల 13న జరగనున్న ఎన్నికలలో కోలగట్ల వీరభద్ర స్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని బాహటంగానే చెబుతున్నారు. బుధవారం నగరంలోని 8వ డివిజన్ లెంక వీధి, లక్క పందిరి వీధి, ఆనంద పేట, దక్షిణ గట్టు, ఆనంద్ ఎన్ క్లేవ్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్,నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఆయన రాకను పురస్కరించుకుని స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. గజమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నగరవాసుల దాహార్తిని తీర్చిన భగీరథుడికి మహిళలు మంగళహారతి ఇచ్చి దీవించారు. పట్టాలిచ్చి శాశ్వత గృహసౌకర్యాన్ని కల్పించిన మంచి మనిషికి తమ అభినందనలు అంటూ పుష్ప వర్షాన్ని కురిపించారు. మొత్తం మీద ఎన్నికల ప్రచారంలో కోలగట్ల వీరభద్ర స్వామికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు వీర తిలకాలను దిద్దారు. మరోసారి తనకు శాసనసభ్యుడిగా గెలిపిస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని కోలగట్ల వీరభద్ర స్వామి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు డోల మన్మధ కుమార్ మాట్లాడుతూ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో ఎన్నో ఏళ్లనాటి సమస్యలు కూడా పరిష్కారమ య్యాయన్నారు. మాట తప్పని మడమతిప్పని నేతగా జగన్మోహన్ రెడ్డి హామీలన్నీ నిలబెట్టుకున్నా రన్నారు. కానీ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తన పదవీకాలంలో ,ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలను మోసగించాడని అన్నారు. 2019 నాటి ఎన్నికల ఫలితాలే మరలా పునరావృతం అవుతాయని జోస్యం చెప్పారు. డివిజన్ ఇంచార్జ్ ఆదారి నగేష్ మాట్లాడుతూ అన్నా అంటే పలికే వ్యక్తి వీరభద్రస్వామి అని అన్నారు. సహాయానికి వెనుకాడని గొప్ప మనసున్న మనిషి స్వామన్నయ్య అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించారని గుర్తు చేశారు. మరోసారి ఆయనకు శాసనసభ్యునిగా అవకాశమిస్తే నగరం మరింత అభివృద్ధి చెంది ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, చిల్లా పుష్ప, పల్లి సన్యాసిరావు, చిట్టెళ్ళ రాంబాబు, ముళ్ళు త్రినాథ్, కె వి ఎస్ ఎన్ మూర్తి, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ రెడ్‌క్రాస్ డే వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఎస్.కోట వారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా రెడ్‌క్రాస్, ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు నోబుల్ శాంతి బహుమతి గ్రహీత కీర్తిశేషులు హెంద్రీ డ్యూనంత చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే కేంద్ర కమిటీ వారు రోగులు సేద తీరడానికి ఇచ్చిన టెంటును ఆసుపత్రి ఆవరణలో హాస్పిటల్స్ సూపర్డెంట్ ఏ.నీల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ దొడ్డి సూర్యారావు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గ్లోబల్ లో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మానవాళికి సేవ చేయడంలో సంస్థ ముందుంటుందని, మానవాళికి శాంతిని ప్రసాదించడంలో ప్రజల భాగస్వామితో కీలక భూమిక వహిస్తున్నదని గుర్తు చేశారు. అత్యవసర సమయంలో రోగులకు రక్తాన్ని అందించి గొప్ప దాతృత్వం వహిస్తున్నదని అన్నారు. సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ వైస్ చైర్మన్ ఏ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సేవే పరమావధిగా ముందుకు వెళ్తున్నారని, అవసరమైన చోట తమ సేవలను అందించడానికి సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ బయో మెడికల్ ఇంజనీర్ బి.శ్రీకాంత్, డాక్టర్ శ్రీనివాస్, హెడ్ నర్స్ సరోజిని, సబ్ డిస్టిక్ బ్రాంచ్ ఎస్.కోట కోశాధికారి శ్రీనాధు వెంకన్నబాబు, ఎంసీ మెంబర్లు కే కొండలరావు మాస్టారు, వానపల్లి రమేష్ మాస్టర్, కార్యదర్శి జి ధనుంజయ్, లైఫ్ మెంబర్ డి.పూర్ణచందు, జూనియర్ రెడ్ క్రాస్ మెంబర్లు వి.లోకేష్, ఎం.మురళి పాల్గొన్నారు.

నాల్గవ రోజు 192 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలింగ్

దరఖాస్తు చేసుకున్న వృద్ధులు, వికలాంగులు 15మంది ఇళ్ల వద్ద ఓటింగ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మే 13వ తేదీన ఎన్నికల విధుల్లో పాల్గొననున్న పోలీసు, వైద్యారోగ్యశాఖ, మిలిటరీ తదితర ఉద్యోగులు 192మంది తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఎస్.కోటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కేంద్రంలో బుధవారం వేసుకున్నారు. అలాగే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న 85 ఏళ్ల వయస్సు పైబడిన వృద్ధులు, వికలాంగులు 16 మందికి గాను 15మంది తమ ఇళ్ల వద్దకు వచ్చిన ఎన్నికల సిబ్బంది ఎదుట తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ స్పష్టం చేశారు. ఇక ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొననున్న ప్రభుత్వ ఉద్యోగుల్లో ఇంకా మిగిలిపోయిన పలువురు ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను గురువారం అనగా 9న ఓట్లను వేసేందుకు అవకాశం కల్పించామని రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ వెల్లడించారు.

లొట్లపల్లి వైసీపీలో భారీ కుదుపు

గ్రామ పెద్ద, సంతనిర్వాహకుడు శ్రీనురాజు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-జామి: మండలంలోని లొట్లపల్లి పంచాయతీ లోని వైసీపీ పార్టీలో భారీ కుదుపు వచ్చింది. గ్రామం లో వైసీపీకి పెద్దదిక్కుగా ఉన్న సంతనిర్వాహకుడు కె. శ్రీనురాజుతోపాటు మాజీ వైసీపీ ఎంపిటిసి జె.నూకరాజుతోపాటు 120 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. లొట్లపల్లి పంచాయతీ ఎన్నికలలోనూ, ఎంపిటిసి ఎన్నికలలోనూ శ్రీనురాజు పాత్ర అత్యంత కీలకమైనది. ఊహించని విదంగా జరిగిన ఈపరిణామానికి వైసీపీ నాయకులు ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం మండలంలో లొట్లపల్లి విషయం చర్చానీయాంశగా మారింది. గజపతినగరం నియోజకవర్గం పరిదిలో ఉన్న 12 పంచాయతీలలో లొట్లపల్లి వైసీపీకు మంచి పట్టుగా ఉండేది. నేడు శ్రీనురాజు టీడీపీలో చేరడంతో టీడీపీకి ఊహించని బలం చేకూరింది. వీరంతా బుధవారం గజపతినగరం టీడీపీ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా కండువాలను వేసుకున్నారు. ఈకార్యక్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, సీనియర్ నేతలు కొత్తలి సూర్యారావు, దనియాల పైడిరాజు, ఎన్నింటి అప్పలరాజు, ముకుందశ్రీను,గోపి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ధర్మవరం, ఎస్.కోట తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మరుక్షణమే తొమ్మిది గ్యారెంటీల పథకాలను అమలు చేసి అందరికీ మేలు చేకూరుస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికార వైసీపీ, ప్రతిపక్ష పార్టీ టిడిపి గాలికి వదిలేశారని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పదాల మణిబాబు, హెచ్.నానాజీ, అప్పారావు, గోపి, సత్యారావు, ఆర్టీసీ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జైభీమ్ రావ్ పార్టీ అభ్యర్థి లను గెలిపించండి

మాజీ హైకోర్టు న్యాయమూర్తి శ్రావణకుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్రంలో అవినీతికి పాల్పడిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంను ఓడించాలని, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు పలు అవినీతికి పాల్పడ్డారని శంబంగి పై నిప్పులు చెరిగారు. రైల్వే జంక్షన్ నుంచి పట్టణంలో జైభీమ్ రావ్ పార్టీ అభ్యర్థిలను గెలిపించడానికి ఓటర్లు కోటు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థిలను గెలిపించాలని భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం దక్షిణ దేవుడి సెంటర్ వద్ద బహిరంగ సభలో శ్రావణ కుమార్ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ప్రభుత్వం చేసిన అవినీతి పై దుయ్యబట్టారు. అనంతరం నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట నాయుడును, ఎంపి అభ్యర్థి చిన్నం అరుణ కూమార్, పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి పైల జ్యోతిలను కోటు గుర్తుకు ఓటేయాలని కోరారు.

ఎన్నికల ఏర్పాట్ల బాధ్యత సెక్టార్ అధికారులదే

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికల రోజున పోలింగ్ బూత్ ల వద్ద ఏర్పాట్లన్నీ పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. పోల్ డే మానేజ్మెంట్ సిస్టం ప్రకారంగా విధులన్నీ నిర్వహించాలన్నారు. బుధవారం సెక్టార్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల సిబ్బందికి సరైన ఆహారం సమయానికి అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాక్ పోల్ సమయానికి ఖచ్చితంగా జరిగేల చూడాలని, ఆర్ఓ, పి.ఓ లతో సమన్వయం చేసుకోవాలని ఎట్టి పరిస్థితి లోను నిర్దిష్ట సమయం లో జరగాలని తెలిపారు. సెక్టార్‌లో నున్న అందరి ఫోన్ నెంబర్లను నోట్ చేసుకోవాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద బారికాడింగ్, లైటింగ్, తాగునీరు, షేడ్‌లు, అవసరమైన చోట జనరరేటర్ ఏర్పాట్లను చేయాలన్నారు. వంద మీటర్లు, రెండు వందల మీటర్లు గుర్తించాలని తెలిపారు. వంద మీటర్ల బయట ఓటర్ అసిస్టెంట్ బూత్ ను ఏర్పాటు చేసి బి.ఎల్.ఓ ను ఇంచార్జ్ గా పెట్టాలని తెలిపారు. క్యు లైన్ నిర్వహణ ఈవిఎం ల రీప్లేసుమేంట్ తదితర అంశాలను సెక్టార్ అధికారులే చూడాలన్నారు. ఎన్నికల సిబ్బందికి టిఎడిఎ ల చెల్లింపులు, పోల్ రిపోర్ట్ లు అనక్సర్ 5, 6 అందించే బాధ్యత సెక్టార్ అధికారులదేనని స్పష్టం చేసారు. సెక్టార్ లోని ప్రతి అంశం సెక్టార్ అధికారుల కనుసన్న లలో జరగాలని, వాహనాల నియంత్రణ కూడా సెక్టార్ అధికారులే చూడాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభం నుండి రెండు గంటల లోపలే అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలనీ, ముగిసే లోపల మరల అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్ కు ఈ వి ఎం లను చేర్చే వరకు బాధ్యత వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జేసి కార్తీక్, డి.ఆర్ .ఓ అనిత, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అందజేసిన సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం పురపాలక సంఘం పరిధిలో గల గొల్లపల్లి 14, 27వ వార్డుల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఆయన నిర్వహించారు.మునుపెన్నడూ లేని విధంగా అర్హత ఉన్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే దానికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇదే విధంగా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాన్ గుర్తుపై వేసి తనను జిల్లా పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యూత్ అధ్యక్షులు శంబంగి శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు జేసిఎస్ కన్వీనర్లు తమ్మి రెడ్డి దామోదర్, రేజేటి విశ్వేశ్వరరావు న్యాయవాది రూంకానా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం మహిళా జూనియర్ కళాశాలలో చేరండి

విశాలాంధ్ర -శృంగవరపుకోట: పదోతరగతి ఉత్తీర్ణులైన అమ్మాయి లందరూ ధర్మవరంలో గల హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ (మహిళా జూనియర్ కళాశాల)లో చేరాలని ప్రధానోపాధ్యాయుడు బి.ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు కోరారు. ధర్మవరం హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ (మహిళా జూనియర్ కళాశాల) హెచ్ఎం బి.ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు ఎస్ వి ఎస్ యన్ మూర్తి (సతీష్ మాస్టర్), రహీం షేక్ లాల్, పొట్నూరు శివాజీ, తమ్మినాన రాజేష్, కోటంశెట్టి జయలక్ష్మి తదితర హైస్కూల్ ప్లస్ అధ్యాపకుల ఆధ్వర్యంలో పోతనాపల్లి, ధర్మవరం, మామిడిపల్లి తదితర గ్రామాల్లో బుధవారం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన అమ్మాయిలందరూ ధర్మవరం గ్రామంలో గల హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ (మహిళా జూనియర్ కళాశాల)లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరాలని అమ్మాయిల తల్లిదండ్రులను కోరారు. హైస్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అమ్మాయిలు ఈ సదవకాశం వినియోగించుకోవాలని వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థులకి యాదవులు మద్దతు

విశాలాంధ్ర-గజపతినగరం: ఓటమి అభ్యర్థులకే యాదవుల మద్దతు ప్రకటించారు బుధవారం గజపతినగరం నియోజకవర్గం యాదవులు బొండపల్లిలో సమావేశమయ్యారు ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు మాట్లాడుతూ యాదవుల సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందని గొర్రెల కాపరులుగా ఉన్న యాదవులు ఈ విధమైన సహాయ సహకారాలు అందలేదని పేరుకే కార్పొరేషన్ పెట్టారని వైసీపీ ప్రభుత్వం యాదవుల సంక్షేమం పూర్తిగా విస్మరించిందని వారు వాపోయారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నడగల కృష్ణ మాట్లాడుతూ యాదవుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అర్హులైన ప్రతి ఒక్క యాదవ కులస్తులకు న్యాయం చేకూర్చుతామన్నారు ఈ కార్యక్రమంలో బొండపల్లి ఎక్స్ ఎంపీటీసీ మాన్యాల ఏరుకు నాయుడు పిట్ట బాబు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర -శృంగవరపుకోట: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి సమక్షంలో శృంగవరపుకోట 17వ వార్డు సభ్యురాలు కోనూరు భారతి ఆధ్వర్యంలో సుమారు 300 మంది వైసీపీ నుంచి టీడీపీలో బుధవారం చేరారు. వార్డ్ మెంబెర్ భారతి, మిగిలిన వారికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి , వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ వైసీపీ పార్టీ రానున్న ఎన్నికల్లో దారుణంగా ఓడిపోతోందని ప్రజలు అందరూ చంద్రబాబు సూపర్ సిక్స్ కి అందరూ మెచ్చి టీడీపీలోకి వస్తున్నారన్నారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి, ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ బాబుని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ సండి సోమేశ్వరావు, ఎస్.కోట మేజర్ పంచాయతి సర్పంచ్ సంతోషి కుమారి, ఎంపీటీసీ వాకాడ సింహాచలం, మోపాడ గౌరినాయుడు, మజ్జి దేవి, వార్డ్ మెంబర్లు మామిడి కృష్ణవేణి, నాయకులు బొడ్డేటి సూరి అప్పారావు, దుల్ల రమణ, మంగరాజు, సిమ్మ అప్పారావు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

2వ వార్డు మాజీ సభ్యులు జానకి ఆధ్వర్యంలో పలువురు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణానికి చెందిన 2వ వార్డు మాజీ సభ్యులు చిప్పాడ జానకి, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి చిప్పాడ సత్యం ఆధ్వర్యంలో పలువురు స్థానికులు గురువారం వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యేగా నన్ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయించి గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వార్డు సభ్యులు పాపారావు, వైసీపీ కార్యకర్తలు వసంత దంతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

ఎస్పీ దీపిక ఏం పాటిల్

విశాలాంధ్ర-భోగాపురం: ఎవరైనా అల్లర్లు, విధ్వంసకర సంఘటనలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎం. దీపికా పాటిల్ అన్నారు. మండలంలో గ్రామంలో భోగాపురం ఇన్స్పెక్టర్ ఏ.రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సునకు ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ హాజరై ప్రజలను ఉద్దేశించి ఎన్నికల సందర్భంగా పలు సూచనలు, ఓటర్ల హక్కులు బాధ్యతలు తెలిపారు. బైండోవర్ చేయబడిన వ్యక్తులు ఏమైనా అల్లర్లకు పాల్పడి, ఎఫ్ఐఆర్ నమోదు కాబడినట్లయితే వారు ఇచ్చిన బాండ్ కు కట్టుబడి లక్ష రూపాయలు మండల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వద్ద ప్రభుత్వానికి చెల్లించవలసి ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముక్కాము, కొండరాజుపాలెం, చిన్న కొండరాజుపాలెం, చేపల కంచేరు గ్రామాల మహిళలు, పార్టీల నాయకులు హాజరైనారు. కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఆర్ గోవిందరావు, భోగాపురం, సబ్ ఇన్స్పెక్టర్లు టి.తాతారావు, పి. సూర్యకుమారి పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.